## గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 16-04-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-04-16 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-04-17 | 2024-04-18 | 2024-04-19 | 2024-04-20 | 2024-04-21 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 39.4 | 39.8 | 38.6 | 37.4 | 37.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.8 | 24.1 | 24.4 | 23.7 | 23.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 72 | 68 | 70 | 75 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 45 | 42 | 40 | 47 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 8 | 8 | 8 | 8 |
| గాలి దిశ (డిగ్రీ) | 200 | 230 | 230 | 230 | 230 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 2 | 2 | 2 | 2 |

### వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 38-40 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) క్లోరంథ్రనిలిప్రోల్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశెనగ విత్తే రైతులు ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసి తరువాత మ్యాంకో జెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | 1. వేసవి వేరుశనగగా ఏప్రిల్ మాసంలో వేరుశనగ విత్తే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు మొదలు కుళ్ళు శిలీంధ్రం తెగులు ఆశించకుండా విత్తనశుద్ధి తప్పకుండా చేయాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలా ఆరబెట్టి తరువాత టెబుకోనజోల్ 1 గ్రా. (లేదా) మ్యాంకో జెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. 2. ప్రస్తుతం జిల్లాలో నీటి వసతి కింద వేరుశనగ సాగు చేస్తూ, 15- 20 రోజుల పంట |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | కాలమున్న వేరుశనగ పంటలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. 3. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున రబీ వేరుశనగ కోత చేపట్టుతున్న రైతులు విత్తనం కొరకు వాడు కాయలను వేసవిలో నేరుగా మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. |
| వరి | ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| చెఱకు | 1. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా చెరకు పంటలో బెట్ట పరిస్థితులు రాకుండా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. 2. పీక పురుగు ఆశించినట్లయితే నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./ లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. • ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు తోటలకి నీరు పెట్టాలి. దీని వలన పిందె పెరుగుదల బాగా వుండి పిండే రాలుట తగ్గుతుంది. |
| మిరప | • ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొని ఉన్నందున పైముడత మరియు క్రింది ముడత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జోలోన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వాటర్ మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |